WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-2-2025





## కాంగ్రెస్ ధర్నా

కేంద్ర బడ్జెట్ తీరుపై

మంత్రి తుమ్మల మండిపాటు

తెలంగాణకు తీరని అన్యాయం

ప్రాజెక్టులకు ప్రాధాన్యత లేదు

04



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ

02



## పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

- ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణపక్కాగా జరగాలి
- ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ శ్రీజ

07



08

# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు

## ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి

### అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మహా

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
4-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ



**ఖమ్మం , ఫిబ్రవరి- 03:మహా:** జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్. నారాయణ, టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి, మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య, విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
4-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ముగిసిన భక్తరామదాసు జయంతి ఉత్సవాలు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 మహా: మండల కేంద్రంలోని భక్తరామదాసు ధ్యాన మందిరంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలు సోమవారం తో ముగిశాయి. ఈ నెల 1 నుంచి ప్రారంభమైన జయంతి ఉత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ మరియు పాలనా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, శ్రీ భక్తరామదాసు విద్వత్ కళాపీఠం వారి సయుంక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. కాగా మునుపెన్నడూ లేని విధంగా అధికారులు ఉత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపలేదని... రామదాసు భక్తులు మండిపడ్డారు. సోమవారం రాత్రి, ముగింపు సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. తౌలుత మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, బొందయ్య, వాసవి, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, మామిడి సుభద్ర, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, జెర్రిపోతుల సత్యనారాయణ, వడ్డె జగన్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, కడియాల నరేష్, గుట్టిగుండ్ల విజయ్, పి.రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**

**కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం**

కూసుమంచి, ఫిబ్రవరి 3, మహా: అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.



# మిర్చిరైతుపై సిండికేట్ దెబ్బ

**జెండా పాటలోనే మోసం**

**జెండాపాటను అడ్డుకున్న సిపిఐ**

**మార్కెట్‌లో రైతుల ఆందోళన**





ఖమ్మం 3 ఫిబ్రవరి: మహా: ఖమ్మం మార్కెట్లో ధర రాకుండా మిర్చిరైతులను సిండికేట్ వ్యవహారం రైతులను దెబ్బతీస్తున్నదని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. వ్యాపా రులు సిండికేట్గా ఏర్పడి మిర్చిరైతులకు ధర రాకుండా నియంత్రిస్తున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిలో మార్పురాకుంటే ఖమ్మం మిర్చియార్డ్లో లావాదేవీలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరిగిన మిర్చి జెండాపాటను అడ్డుకున్నారు. వ్యాపారులు సిండికేట్ గా మారి మిర్చిరైతులకు గిట్టుబాటు ధరలేకుండా అడ్డుకుంటున్నారని రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఆందోళనతో దిగివచ్చిన మార్కెట్ కమీషనర్ తిరిగి జెండాపాటను నిర్వహించారు. మొదట రూ.13 వేలుగా నిర్ణయం జరిగిన జెండాపాట, సి.పి.ఐ, రైతు సంఘం ఆందోళన తరువాత మరల జెండాపాట నిర్వహించగా రూ.14,200/- లుగా నిర్ణయించారు. కేవలం వ్యాపారులు సిండికేట్ కారణంగానే మిర్చిధర తగ్గుతుందని దీనితో మరోసారి రుజువైంది. రైతు సంఘం, సి.పి.ఐ ఆందోళనతో వ్యాపార లావాదేవీలు రెండు గంటలపాటు నిలిచిపో యాయి. ఈ సందర్భంగా హేమంతరావు మా ట్లాడుతూ ఈ ఏడాది మిర్చిపంటకు పెట్టుబడి గణనీయంగా పెరిగిందని, అదే సమయంలో దిగుబడి తగ్గిందని తెలిపారు. వ్యాపారులు మార్కెట్ ఉద్యోగులు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని ధర తగ్గేందుకు సిండికేటే కారణమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా వ్యాపారులు అడ్డుకుంటుంటే దానిని అడ్డుకోవలసిన ఉద్యోగులు యథాశక్తి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండిసురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామ కృష్ణ, పగడాల మల్లేష్.సి.పి.ఐ రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఇటికాల రామకృష్ణ, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, నూనెశశిధర్, రాసాలమోహన్రావు, అబ్బూరి మహేష్, ఎం.శ్రావన్, బానోత్ రవికుమార్, పోటు పూర్ణచంద్రరావు, మార్గం శ్రీను, లక్కలకృష్ణ, నంబూరి శంకర్రావు, వెన్నం భాస్కర్రావు, మామిళ్ళ సుదర్శన్, భూక్యారవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సిండికేటుపై చర్యలు తీసుకోవాలి

కేంద్రప్రభుత్వం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర కుండా అడ్డుపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్లలో గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందుతుందన్నారు. మొదట వెయ్యి తగ్గిన పాట తర్వాత ఎందుకు పెరిగిందని, వ్యాపారులు కొద్దిమాత్రమే హాజరవుతున్నారని, ఈ సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మార్కెట్ను అడ్డుకుంటామని, కార్యకలాపాలను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.

### గిట్టుబాటు లభించేలా చర్యలు

రైతులకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఎ.ఎం.సి. చైర్మెన్ యరగర్ల హనుమంతరావు తెలిపారు. ఆందోళన చేస్తున్న సి.పి.ఐ. రైతు సంఘం నాయకులతో తన చాంబర్లో చర్చలు జరిపారు. మిర్చి ధర తగ్గడానికి కారణాలను సి.పి.ఐ. రైతు సంఘం నేతలు చైర్మెన్కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు గోనెసంచి ధర బయట మార్కెట్లో రూ.50 ఉండగా వ్యాపారులు రైతులకు రూ. 25 మాత్రమే చెల్లిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నష్టం జరుగకుండా వ్యాపారలావాదేవీలు జరిగేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. చర్చల అనంతరం హన్మంతరావు మాట్లాడుతూ అతి కొద్దిరోజులలో రైతు సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ఖమ్మం అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ ధర్నా

**కేంద్ర బడ్జెట్ తీరుపై మంత్రి తుమ్మల మండిపాటు**

**తెలంగాణకు తీరని అన్యాయం**

**సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత లేదు**



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 3 , మహా:** తెలంగాణకు అన్యాయం చేస్తూ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఖమ్మం అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించగా, ఆయన మాట్లాడుతూ మోదీ సర్కార్ తెలంగాణపై వివక్ష చూపిస్తోందని విమర్శించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు.

### సాగునీటి ప్రాజెక్టులకు నిధుల్లేవు

తెలంగాణ రైతాంగానికి కీలకమైన సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం ప్రాధాన్యం ఇవ్వలేదని తుమ్మల అన్నారు. పోలవరం మాదిరిగా తెలంగాణలోని ప్రాజెక్టులకు నిధులిచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కానీ మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని అవహేళన చేస్తోందని వ్యాఖ్యానించారు.

### తెలంగాణ విమానాశ్రయాలకు విభజన దెబ్బ

నూతనంగా అభివృద్ధి చేయాల్సిన విమానాశ్రయాలకు కేంద్రం నిధులు కేటాయించలేదని మంత్రి మండిపడ్డారు. నేడు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నా, ఇక్కడి ప్రాజెక్టులకు కేంద్రం మొండి చేయి చూపుతోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా విజ్ఞప్తి చేసినా ఎలాంటి సానుకూల ప్రతిస్పందన రాలేదన్నారు.

### బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పై కేంద్రం మౌనం

దశాబ్దాలుగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అంశం పెండింగ్‌లో ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ కృషి చేసినా, బీజేపీ మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం

బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోందని, కానీ తెలంగాణకు తక్కువగా మంజూరు చేస్తోందని తుమ్మల ఆరోపించారు. విభజన హామీలను కూడా అమలు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రత్యేకంగా అభివృద్ధి చెందాల్సిన ప్రాంతాలకు తగిన విధంగా నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు.

### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

కేంద్ర ప్రభుత్వం తీరుపై కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. ఖమ్మం అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ వినతిపత్రం సమర్పించారు. బడ్జెట్‌పై మరింత పోరాటం చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ ఆందోళనకు ప్రజా మద్దతు

కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతోందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. తెలంగాణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం తీరును గమనిస్తున్నారని, త్వరలోనే భవిష్యత్తులో తగిన మూల్యం చెబుతారని తుమ్మల వ్యాఖ్యానించారు.

### కేంద్రానికి తెలంగాణ కాంగ్రెస్ హెచ్చరిక

తెలంగాణపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపితే ఊరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## తేజస్ మిల్క్ ఏజెన్సీ ప్రారంభోత్సవం



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 3, మహా:** ఖమ్మం బుర్హాన్ పురం రోడ్ నెంబర్ 6 లో నూతనంగా ప్రారంభమైన తేజస్ మిల్క్ ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్పొరేటర్ శీలంశెట్టి రమా , మాజీ కార్పొరేటర్ తోట రామారావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల ఉత్పత్తుల అవసరం ప్రతి ఇంటికీ ఎంతో కీలకమని, ప్రజలకు నాణ్యమైన మిల్క్ ప్రొడక్ట్స్ అందించాలనే లక్ష్యంతో తేజస్ మిల్క్ పార్లర్ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. సంస్థ యజమాని కట్టా గురవయ్యను అభినందిస్తూ, వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిఎన్ఆర్ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## యుద్ధకళతో ఆత్మరక్షణ





**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 3 , మహా:** జాతీయ స్థాయి కరాటే పోటీలు ఆదివారం స్థానిక వర్తక సంఘం భవనం (ఛాంబర్ అఫ్ కామర్స్ కామర్స్ ) లో సైదులు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఖమ్మం 3 టౌన్ సిఐ టి రమేష్ ప్రారంభించగా ట్రాఫిక్ సీఐ-2 సాంబశివరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమానికి తుమ్మల యుగంధర్ అన్న పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు . సుమారుగా 50 స్కూల్ నుండి 1000 విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నారు . బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ గర్ల్స్ ఎస్కే రిజహర్ గెలుపొందగా , బాయ్స్ ఎస్.కె ఆదిల్ పాషా బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు . ఈ యొక్క పోటీలకు న్యూ విక్టరీ టాలెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ బొల్లా మోహన్ రెడ్డి , బొల్లా రమేష్ రెడ్డి లు సహాయ సహకారాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో మాస్టర్స్ రాము , బాబు , గాఫుర్ , సందేశ్ , వీరన్న , ఖాసీం తో పాటు చాలామంది కరాటే మాస్టర్ లు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీనీ కలిసిన నాయకులూ

**బోనకల్,ఫిబ్రవరి 3, మహా:** సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై ఖమ్మంకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా జాన్ వెస్లీ కి సోమవారం పార్టీ కార్యాలయంలో పూల బొకేను అందించి నాయకులూ శుభాకాంక్షలు తెలిపారు.బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం మధిర డివిజన్ మాజీ సభ్యులు వల్లంకొండ సురేష్, పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి కుల వివక్షతకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం జరగాలని, సమాజంలో అందరికీ న్యాయం, సమాన అవకాశాలు ఆర్థిక, రాజకీయ రంగాలలో అందరూ అభివృద్ధి కావాలని, జరగాలని ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, సైకిల్ యాత్రలో రాష్ట్రం మొత్తం తిరిగి సబ్ ప్లాన్ సాధనలో కీలక భూమిక పోషించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాస మహోత్సవము



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 3 , మహా:** ఖమ్మం గుట్టల బజార్ శ్రీ రామకృష్ణ విద్యాలయం లో సామూహిక అక్షరాభ్యాసాలు చాలా ఘనంగా జరిగినాయి . 1966 నుండి ఒక ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున ఉచితంగా శిశువులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించటం శ్రీ సరస్వతి విద్యాపీఠం కు చెందిన శిశు మందిరాలకే సాధ్యమని ప్రధాన ఆచార్య సంతోష గౌతమ్ మాట్లాడుతూ తెలియజేశారు . ఈ విద్యాలయం నందు 91 మంది శిశువులు అక్షర స్వీకారంగా వించారు .

మహా పత్రిక
ANN తెలుగు

# అర్జీలను పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఫిబ్రవరి -03 మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లలో అందుబాటులో ఉంచుకోవాలి**

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్**



**ఖమ్మం, ఫిబ్రవరి - 03:మహా:** రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి ఎం. అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి, స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా మ్యాపింగ్, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత, సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాలపై కార్యదర్శి, అదనపు కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వ దశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేసి పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నామని, క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలి

ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నియమించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరిస్తూ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని అదనపు కలెక్టర్‌లను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకొని సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు.

# పిహెచ్సిలో వైద్యుల దినోత్సవం



**ముదిగొండ ఫిబ్రవరి 3(మహా ):** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా వైద్యాధికారి అంకం అరుణాదేవి కేక్ కట్ చేసి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్ రావు,సూపర్వైజర్స్ లత, రాణి,పద్మావతి,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు,ఫార్మసిస్ట్ సత్యవతి, స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి పాల్గొన్నారు.

# నులిపురుగుల రహిత సమాజానికి కృషి



**ముదిగొండ ఫిబ్రవరి 3(మహా ):** నులిపురుగుల రహిత సమాజానికి కృషి చేయాలని వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు. తాహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం సోమవారం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 10న జాతీయ నులిపురుగుల దినోత్సవమన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ డి వార్మింగ్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు,కళాశాలలో అంగన్వాడి కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతంకై అధికారులు సహకరించాలన్నారు. ఈసమావేశంలో తాహశీల్దార్ కె సునీతఎలిజిబెత్, పశు వైద్యాధికారి పి అశోక్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇ విజయరాజు,ఎంఈఓ డి రమణయ్య సిహెచ్ఓ మధుసూదన్ రావు,విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు,హెల్త్ సూపర్వైజర్స్ లత,పద్మావతి,రాణి,అంగన్వాడి సూపర్వైజర్స్, వల్లభి పిహెచ్సి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# రాంబాబు కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం



**ముదిగొండ ఫిబ్రవరి 3(మహా):** మండలపరిధిలో వల్లభిలో మృతుడు రాంబాబు కుటుంబానికి భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ పొట్ల కృష్ణకుమారిప్రసాద్ దంపతులు సోమవారం రూ10 వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా సమయంలో మృతి చెందిన రాంబాబుకు భార్య,నలుగురు కుమార్తెలు ఉన్నారు. రాంబాబు మృతి చెందిన సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మాజీ సర్పంచ్ పొట్ల కృష్ణకుమారిప్రసాద్ దంపతులు అందజేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తూ దాతృత్వాన్ని చాటారు. ఈకార్యక్రమంలో భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు బిచ్చాల ధనమూర్తి,కొండా విజయభాస్కర్,తమ్మిశెట్టి ఏడుకొండలు,పొట్ల రవి,వెంకటరమణ,ఏనుగుల బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు కచ్చితంగా అమలు చేయాలి

| కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు కచ్చితంగా అమలు చేయాలి | రుణమాఫీ పూర్తి కాకపోతే ఉద్యమం తప్పదు | సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం |
|---|---|---|






**ఖమ్మం, ఫిబ్రవరి 3: మహా:** ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపిస్తోందని సిపిఎం విమర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసింది. హామీల అమలుకు ప్రభుత్వం ముందుకు రాకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.డి. జహంగీర్ అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవన్‌లో జరిగిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్. వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం భారీ హామీలు ఇచ్చిందని, అయితే ఇప్పుడు సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా రూ. 2 లక్షల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎటువంటి కండీషన్లేకుండా ప్రతి కుటుంబానికి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద భూమిలేని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. 12 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ తర్వాత ఉపాధిహామీ పనులకు లింకు చేస్తూ వేలాది మంది లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటించారని, ఈ అన్యాయాన్ని వెంటనే సవరించాలని కోరారు. పట్టణాల్లో కూడా భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఈ పథకం అందజేయాలని స్పష్టం చేశారు. ఎస్.వీరయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయకుండా మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ ధోరణి సరైంది కాదని, ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని తెలిపారు. ఈ సమావేశంలో చెరుపల్లి సీతారాములు, పోతినేని సుదర్శన్, ఎం.డి. అబ్బాస్, మల్లు లక్ష్మి, నున్నా నాగేశ్వరరావు, ఎం. సాయిబాబు, మచ్చా వెంకటేశ్వర్లు, సాదుల శ్రీనివాస్, ఎం. సుధాకర్ రెడ్డి, బందు సాయిలు, బీరెడ్డి సాంబశివ, జి. ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిపిఎం నేతలు ప్రభుత్వ హామీల అమలుపై ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరిస్తూ త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## గోడౌన్‌లోని బియ్యంను పరిశీలించిన రాయల



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 మహా:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న సివిల్ సప్లై బియ్యం ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. సోమవారం మార్కెట్ గోడౌన్ లో నిల్వ చేసిన బియ్యం ను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ కెపాసిటీ ఎంత... సివిల్ సప్లై నుంచి ఎంత వస్తుంది... నిల్వ కు తగిన ఏర్పాట్లు గురించి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో పాటు మండల కేంద్రంలో టీ సేవించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా రూపకల్పనకై నేడు మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం

**బోనకల్, ఫిబ్రవరి 3,మహా:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించింది.ఇప్పటికే వార్డుల వారీగా మండల వ్యాప్తంగా గల 22 గ్రామపంచాయతీల ఓటరు జాబితా తుది దశకు చేరుకుంది.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి పత్రికా ప్రకటనలో తెలిపారు.ఓటర్ జాబితాపై పార్టీల సలహాలు,సూచనలు,అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం తుది జాబితా విడుదల చేయనున్నారు.

## కేంద్రానిది రాజకీయ బడ్జెట్

### సి.పి.ఐ జిల్లా సమితి సమావేశంలో కూనంనేని




**ఖమ్మం 3 ఫిబ్రవరి : మహా:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపీ బడ్జెట్ అని బీజేపీ రాజకీయ అవసరాలను తీర్చేవిధంగా బడ్జెట్ ఉందని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. బీజేపీ రాజకీయ అవసరాలకనుగుణంగా కేటాయింపులున్నాయని ఆయన తెలిపారు. సి.పి.ఐ జిల్లా సమితి సమావేశం సోమవారం కొండపర్తిగోవిందరాలు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ బీజేపీ విధానాలతో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, పేదలు మరింతపేదలవుతుంటే సంపన్నులు మరింత సంపద పోగేసుకునే అవకాశాన్ని బీజేపీ కల్పిస్తుందని ఆయన అన్నారు. బడ్జెట్ తర్వాత సామాన్య ప్రజలకు సైతం బీజేపీ విధానాలు అవగతమవుతున్నాయని వేతన జీవులకు ఊరట అన్న ప్రకటన సోమవారం నిర్మలా సీతారామన్ ప్రకటనతో వేతన జీవులను సైతం ఆలోచింప చేస్తుందన్నారు. ఒక మత విశ్వాసలను రెచ్చగొడుతూ మరోపక్క ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ దేశంలో శాంతి, ప్రజా స్వామ్య పరిరక్షణకు బీజేపీ ప్రమాదకరంగా మారిందన్నారు. ధరల నియంత్రణపై కేంద్రప్రభుత్వం పట్టుకోల్పోయిందని రైతులు వ్యవసాయ ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలాన తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రవేశపెట్టారు.

## వరి గడ్డి దగ్ధం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 మహా:** ఓ బాలుడు తెలియక అగ్గిపుల్ల గీసి వేయటంతో వరి గడ్డి దిండ్లు దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన భూక్యా రవి అనే రైతుకు చెందిన వరి గడ్డి దిండ్లు వద్ద ఓ బాలుడు తెలిసి తెలియక అగ్గిపుల్ల అంటించాడు. అంతే దాదాపు 300 వరి గడ్డి దిండ్లు దగ్ధమయ్యాయి. వరి గడ్డి వాము గ్రామంలో ఇళ్ల మధ్య ఉండటంతో స్థానికులు భయంతో మంటలను అదుపు లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే గడ్డి పూర్తిగా కాలిబూడిదైంది. దీంతో గడ్డి దగ్ధం కావటానికి బాలుడు కారణమని వారి కుటుంబంతో గొడవకు దిగారు.ఇరువర్గాలు వారు అరుపులు, కేకలతో ఘర్షణ కు తలపడ్డారు. దీంతో గ్రామస్తులు జోక్యం 'చేసుకుని ఇరువర్గాల వారిని చర్చల ద్వారా శాంతింపచేశారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరారు.



## మల్లు నందినీ కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటి



**బోనకల్, ఫిబ్రవరి 3, మహా:** మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో నూతనంగా నియమించిన ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షులు,ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు,తూటికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు,ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు,ఆత్మ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ,రామపురం గ్రామ శాఖ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతి నారాయణ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియకుమార్ ఉన్నారు.

## ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమం విజయవంతం

**ఖమ్మం, ఫిబ్రవరి 3, మహా:** ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు. బాలు రు-44, బాలికలు 04 మొత్తం మంది 53 మంది వున్నారని అన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు16 మంది, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 37 మంది వున్నట్లు తెలిపారు. 02 కేసు నమోదు కాగా 44 బాలకార్మికులని వారి తల్లిదండ్రులకు అప్పగించారని, మరో 09 మందిని రెస్క్యూ హోమ్ కు తరలించారని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.



## ప్రజావాణి సమస్యలపై చర్యలు

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 3, మహా:** ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజలు దరఖాస్తులను స్వీకరించారు. డివిజన్లలో చెత్త చదరాలు, పిచ్చి మొక్కల పెరుగుదల , ఖాళీ ప్రదేశాలు శుభ్రపరచడం గురించి వచ్చిన గమనికలను పరిశీలించారు. ప్రజల అర్జీలను సవివరంగా పరిశీలించిన కమిషనర్ , సానిటరీ సూపర్వైజర్ కి ఆదేశించి, ఈ ప్రదేశాలను వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత కంప్లైంట్లపై, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఆర్వో కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కంప్లైంట్లను సత్వరంగా పరిష్కరించారు. టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ సంబంధిత కంప్లైంట్లపై, ఏసీపీ కి ఫీల్డ్ విజిట్ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ చర్యలతో ప్రజా వాణి కార్యక్రమం అంగీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో వేగంగా స్పందించడం జరిగింది.

## 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు



**ఖమ్మం, ఫిబ్రవరి 3, మహా:** తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

## ముగిసిన భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 మహా:** మండల కేంద్రంలోని భక్తరామదాసు ధ్యాన మందిరంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలు సోమవారం తో ముగిశాయి. ఈ నెల 1 నుంచి ప్రారంభమైన జయంతి ఉత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాలకు చెందిన



కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ మరియు పాలనా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, శ్రీ భక్తరామదాసు విద్వత్ కళాపీఠం వారి సయుంక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. కాగా మునుపెన్నడూ లేని విధంగా అధికారులు ఉత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపలేదని... రామదాసు భక్తులు మండిపడ్డారు. సోమవారం రాత్రి, ముగింపు సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, బొందయ్య, వాసవి, జెర్రిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

**ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి**

**ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**ఖమ్మం, జనవరి -03:మహా:** జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం, ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని, ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు, సంపత్ కుమార్, నర్సింహా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వంద శాతం పన్ను వసూలు

మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

FOLLOW: @ANNTELUGU
4-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు

## అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి -3:మహా:** అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళు లర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చున్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



